

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు

తెలంగాణ **జీవగడ్డ**

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , శుక్రవారం 06-03-2026 సంపుటి :02 సంచిక : 150 పేజీలు :04 వెల : 3.00


# నేడే రాజ్యసభకు నామినేషన్!




జేడీయూ అధ్యక్షుడు, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ రాజ్యసభకు వెళ్లనున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా 'ఎక్స్' వేదికగా ధ్రువీకరించారు. దీంతో ఆయన త్వరలోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నట్టు సంకేతాలు వస్తున్నాయి. ఇప్పటివరకు తాను మూడు సభల్లో సభ్యుడిగా ఉన్నానని, రాజ్యసభ సభ్యుడిగానూ సేవలందించి 'నాలుగు సభల క్లబ్'లో చేరాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.'రెండు దశాబ్దాలుగా మీరు నన్ను నమ్మి ఎంతో మద్దతిచ్చారు. అంకితభావంతో నా నేను విధుల్ని నిర్వర్తించాను. మీ మద్దతు, నమ్మకం వల్లే బిహార్ అభివృద్ధిలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. నా పార్లమెంటరీ జీవితం ప్రారంభించినప్పటి నుంచి నా మనసులో ఓ కోరిక ఉంది. రాష్ట్ర స్థాయిలో రెండు చట్టసభలతో పాటు పార్లమెంట్‌లోని ఉభయ సభలకు ప్రాతినిధ్యం వహించాలనుకున్నాను. అందుకే త్వరలో జరగనున్న ఎన్నికల్లో రాజ్యసభ సభ్యుడిగా నా ప్రయాణాన్ని ప్రారంభించాలి అనుకుంటున్నాను. నూతన బాధ్యతలు చేపట్టాక కూడా బిహార్‌తో నా బంధం ఇలాగే కొనసాగుతుందని హామీ ఇస్తున్నాను. కొత్త ప్రభుత్వానికి నా పూర్తి మద్దతు అందిస్తాను' అని ఎక్స్‌లో రాసుకొచ్చారు నితీశ్ కుమార్.నితీశ్ తాజా ప్రకటనతో.. బిహార్‌కు నూతన ముఖ్యమంత్రి ఎన్నిక అనివార్యం కానుంది. ఈ నేపథ్యంలో బీజేపీ నేతకే సీఎం పదవీ బాధ్యతలు దక్కవచ్చని విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు బీజేపీ ఆశావహులు సీఎం కుర్చీ కోసం పోటీపడుతున్నారు. ఆ జాబితాలో ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా, రాష్ట్ర మంత్రి దిలీప్ జాయస్వాల్, దిఘా ఎమ్మెల్యే సంజీవ్ చౌరాసియా వంటి వారి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ కూడా సీఎం రేసులో ఉన్నట్టు తెలుస్తోంది.



## రాష్ట్రంలో ఐపీఎస్‌ల సంఖ్యను
# 105కు పెంచండి

**న్యూఢిల్లీ/హైదరాబాద్, మార్చి 4 :** తెలంగాణ రాష్ట్రానికి అదనంగా ఐపీఎస్‌లను కేటాయించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. పెరిగిపోతున్న సైబర్ నేరాలు, డ్రగ్స్, వైట్ కాలర్ నేరాలను అరికట్టడం, శరవేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్, పెరుగుతున్న జనాభా, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పునర్వ్యవస్థీకరణ, కొత్తగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఏర్పాటు నేపథ్యంలో తెలంగాణకు మరింత మంది ఐపీఎస్ అధికారులు అవసరమని వివరించారు. బుధవారం ఢిల్లీలో అమిత్ షాతో ఆయన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి, డీజీపీ శివధర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ అదనపు డీజీపీ విజయ్‌కుమార్, ఎస్ఐబీ ఐజీపీ బి.సుమతి సుమారు గంటన్నర పాటు భేటీ అయ్యారు.

2 లో




భారత సంతతికి చెందిన ఓ యూట్యూబర్ కెనడాలో దారుణ హత్యకు గురైంది. గుర్తు తెలియని వ్యక్తి ఆమెను ఇంట్లోనే అతి కిరాతకంగా కత్తితో పొడిచాడు. ఆస్పత్రికి తరలిస్తుండగా యూట్యూబర్ ప్రాణాలు కోల్పోయింది. ఈ సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. లాసల్లే పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పంజాబ్ మూలాలు కలిగిన నాన్సీ గ్రేవాల్ కెనడాలోని ఒంటారియోలో నివసిస్తోంది. నాన్సీ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. పంజాబ్‌కు సంబంధించిన విషయాలపై ఎప్పటికప్పుడు తన అభిప్రాయాలను వీడియోల రూపంలో తెలియజేస్తూ ఉంటుంది.చాలా సందర్భాల్లో ఖలిస్థానీల తీరును తప్పుబట్టటంతో పాటు కెనడా, ఇండియాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల గురించి కూడా మాట్లాడింది. సోషల్ మీడియాలో

2 లో

# గల్ఫ్‌లో తీవ్ర ఉద్రిక్తతలు

## చిక్కుల్లో 23 వేల మంది భారతీయులు




ఇంటర్నెట్ డెస్క్: ఇరాన్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ ప్రాంతంలో 23 వేల మంది భారతీయులు చిక్కుకుపోయినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇరాన్ అణు కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్, అమెరికా దేశాలు దాడులకు దిగడంతో మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసి వేసింది. ఆ జలాల్లో ప్రయాణించే నౌకలపై దాడులు

2 లో

# చిక్కుల్లో 23 వేల మంది భారతీయులు




ఇంటర్నెట్ డెస్క్: ఇరాన్ యుద్ధం నేపథ్యంలో గల్ఫ్ ప్రాంతంలో 23 వేల మంది భారతీయులు చిక్కుకుపోయినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇరాన్ అణు కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్, అమెరికా దేశాలు దాడులకు దిగడంతో మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసి వేసింది. ఆ జలాల్లో ప్రయాణించే నౌకలపై దాడులు తప్పవని హెచ్చరించింది. దీంతో, ముడి చమురు రవాణాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నాయి.
బిహార్ సీఎం సంచలన ప్రకటన.. నేడే రాజ్యసభకు నామినేషన్!
ఇప్పటికే ఆ ప్రాంతంలో ఉన్న పలు ఆయిల్ ట్యాంకర్లు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఆయిల్ ట్యాంకర్లపై జరిగిన దాడుల్లో కొందరు మరణించారు. వీరిలో ఇద్దరు భారతీయులు ఉన్నట్టు కూడా వెలుగులోకి వచ్చింది. ఇక భారత్ జెండాలతో ప్రయాణిస్తున్న 36 నౌకలు కూడా అక్కడి జలాల్లో నిలిచిపోయాయి. వీటిల్లో అధిక శాతం ముడి చమురు రవాణా నౌకలేనని తెలుస్తోంది. వీటితో పాటు కొన్ని కమర్షియల్ కార్గో, ఎల్‌పీజీ గ్యాస్‌ను తరలించే నౌకలు కూడా ఉన్నాయి.ఏడు నౌకలను స్వయంగా ప్రభుత్వ రంగ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్నట్టు సమాచారం. హోర్ముజ్ జలసంధికి పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్ జలాల్లో భారత్ జెండాలు ఉన్న 12 నౌకలు, తూర్పు వైపున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమాన్ జలాల్లో మరో 24 నౌకలు ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు, సౌదీ అరేబియాకు సమీపంలోని ఎర్రసముద్రంలో భారత జెండాలున్న నౌకలు లేవని సమాచారం. రెండు నౌకలు మాత్రం ప్రస్తుతం గల్ఫ్ ఆఫ్ ఏడెన్ జలాలను దాటుతున్నాయట. ఈ నౌకల్లో సుమారు 1,074 మంది భారతీయులు ఉన్నారట.యుద్ధ వాతావరణం నెలకొన్న ప్రాంతాల్లో పరిస్థితిని భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోంది. ఆయా ప్రాంతాల్లోని నౌకలను జాగ్రత్తగా గమనిస్తోంది. అక్కడ ఇరుక్కుపోయిన భారతీయ సిబ్బందితో చర్చిస్తోంది. భారతీయ జెండాలు, సిబ్బంది ఉన్న నౌకల భద్రత కోసం పలు చర్యలు తీసుకుంటోంది. ఈ దిశగా మంగళవారం కేంద్ర షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

# యూట్యూబర్ దారుణ హత్య

భారత సంతతికి చెందిన ఓ యూట్యూబర్ కెనడాలో దారుణ హత్యకు గురైంది. గుర్తు తెలియని వ్యక్తి ఆమెను ఇంట్లోనే అతి కిరాతకంగా కత్తితో పొడిచాడు. ఆస్పత్రికి తరలిస్తుండగా యూట్యూబర్ ప్రాణాలు కోల్పోయింది. ఈ సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. లాసల్లే పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పంజాబ్ మూలాలు కలిగిన నాన్సీ గ్రేవాల్ కెనడాలోని ఒంటారియోలో నివసిస్తోంది. నాన్సీ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. పంజాబ్‌కు సంబంధించిన విషయాలపై ఎప్పటికప్పుడు తన అభిప్రాయాలను వీడియోల రూపంలో తెలియజేస్తూ ఉంటుంది.చాలా సందర్భాల్లో ఖలిస్థానీల తీరును తప్పుబట్టటంతో పాటు కెనడా, ఇండియాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల గురించి కూడా మాట్లాడింది. సోషల్ మీడియాలో ఎంతో యాక్టీవ్‌గా ఉండే నాన్సీపై మంగళవారం రాత్రి గుర్తు తెలియని ఓ వ్యక్తి కత్తితో దాడి చేశాడు. విచక్షణా రహితంగా పలుమార్లు ఆమెను పొడిచాడు. అనంతరం అక్కడినుంచి పారిపోయాడు. రాత్రి 9 గంటల ప్రాంతంలో ఈ దారుణం జరిగింది. స్థానికులు ఈ సంఘటనపై లాసల్లే పోలీసులు, పారామెడిక్స్‌కు సమాచారం ఇచ్చారు.విండ్సర్-ఎసెక్స్ ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ సిబ్బంది రక్తపు మడుగులో పడి ఉన్న



నాన్సీని ఆస్పత్రికి తరలించారు. నాన్సీని పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె ప్రాణాలు కోల్పోయినట్లు ధ్రువీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బుధవారం ఉదయం నాన్సీ ఉంటున్న ఏరియాలోని రెండు ఇళ్లలో సోదాలు నిర్వహించారు. కాంక్రీట్ రహదారితో పాటు నాన్సీ నివసిస్తున్న ఇంటిలోకి వెళ్లే మెట్లపై పలు ఆధారాలను సేకరించారు. ఈ కేసుకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే డిటెక్టివ్ జామీ నెస్టర్‌కు ఫోన్ చేయాలని పోలీస్ ఉన్నతాధికారులు ప్రజలను కోరారు..

# రాష్ట్రంలో ఐపీఎస్‌ల సంఖ్యను 105కు పెంచండి

న్యూఢిల్లీ/హైదరాబాద్, మార్చి 4 :
తెలంగాణ రాష్ట్రానికి అదనంగా ఐపీఎస్‌లను కేటాయించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. పెరిగిపోతున్న సైబర్ నేరాలు, డ్రగ్స్, వైట్ కాలర్ నేరాలను అరికట్టడం, శరవేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్, పెరుగుతున్న జనాభా, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్ల పునర్వ్యవస్థీకరణ, కొత్తగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ ఏర్పాటు నేపథ్యంలో తెలంగాణకు మరింత మంది ఐపీఎస్ అధికారులు అవసరమని వివరించారు. బుధవారం ఢిల్లీలో అమిత్ షాతో ఆయన నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి, డీజీపీ శివధర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ అదనపు డీజీపీ విజయ్‌కుమార్, ఎస్ఐబీ ఐజీపీ బి.సుమతి సుమారు గంటన్నర పాటు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన పలు కీలక భద్రతా అంశాలు, పోలీస్ విభాగం బలోపేతం, మావోయిస్టుల అంశంపై చర్చించారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2016లో మొదటిసారి ఐపీఎస్ క్యాడర్ రివ్యూ జరిగిందని, 2021లో జరగాల్సిన రివ్యూ ఆలస్యంగా 2025లో జరిగిందని.. ఆ సమయంలోనూ ఏడుగురు ఐపీఎస్‌లను మాత్రమే తెలంగాణకు కేటాయించారని అమిత్ షాకు సీఎం వివరించారు. మూడో క్యాడర్ రివ్యూను నిర్దేశిత సంవత్సరమైన 2026లోనే చేపట్టాలన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 83 ఐపీఎస్ అధికారులు ఉన్నారని.. వారి సంఖ్యను 105కు పెంచాలని కోరారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం రేవంత్ తీసుకెళ్లారు. ముఖ్యంగా ఈగల్ ఫోర్స్ కార్యకలాపాలు, సైబర్ నేరాలు, సైబర్ సవాళ్లను ఎదుర్కోవడంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోషిస్తున్న క్రియాశీలక పాత్రను వివరించారు. ఇక వెనుకబడిన జిల్లాల్లో అభివృద్ధి పనులకు కేంద్రం నుంచి అందాల్సిన సాయంపైనా చర్చ జరిగింది. ఈ మేరకు



నిధులు ఇవ్వాలని అమిత్ షాను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

మావోయిస్టుల అంశంపై సుదీర్ఘ చర్చ

రాష్ట్రంలో మావోయిస్టుల అంశం, ప్రభుత్వం అనుసరించిన వ్యూహాలు, దక్కిన ఫలితాలు, మావోయిస్టుల లొంగుబాటు, పునరావాసం తదితర అంశాలపైనా అమిత్ షాకు రేవంత్‌రెడ్డి నివేదికను అందజేశారు. రాష్ట్రంలో గత రెండేళ్లలో గణనీయమైన మార్పులు వచ్చాయని, 591 మంది మావోయిస్టులు లొంగిపోయారని.. ఇది మంచి పరిణామమని అమిత్ షాకు సీఎం, పోలీసు ఉన్నతాధికారులు వివరించారు. తెలంగాణ నుంచి మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్నది కేవలం 11 మందేనని రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు కేంద్ర మంత్రికి వివరించారు. లొంగిపోయిన మావోయిస్టులు వెల్లడించిన భవిష్యత్ కార్యాచరణ వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ పోలీసులను కేంద్ర మంత్రి అమిత్‌షా అభినందించారు. ఆపరేషన్ కగార్‌కు మంచి సహకారం అందించారని, ఆపరేషన్ పూర్తయ్యే వరకు ఇలాగే కొనసాగాలని, మిగతా మావోయిస్టులు కూడా లొంగిపోయేలా చూడాలని చెప్పారు. తెలంగాణలో ఈగిల్ టీమ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఇక తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, బెంగాల్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ తదితర మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల పోలీసులు, నాయకులు కూడా కేంద్ర హోంమంత్రితో భేటీ అయ్యారు.

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక





# ఆ క్యాచ్ పట్టి ఉంటే భారత్ ఓడిపోయేదా?

ఇంటర్నెట్ డెస్క్: ముంబై వాంఖడే స్టేడియంలో నేడు జరిగిన టీ20 వరల్డ్ కప్ సెమీస్‌లో ఇంగ్లండ్‌పై డిఫెండింగ్ చాంపియన్ భారత్ ఘన విజయం సాధించింది. ఇది భారత అభిమానులు ఎన్నడూ మర్చిపోలేని విజయం. ఇంగ్లండ్‌కు ఏకంగా 254 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించిన భారత్ తొలి నుంచే ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచింది. ఫలితంగా ఇంగ్లండ్ బ్యాటర్లు రక్షణాత్మక ధోరణిలో ఆడటం, రన్ రేట్ తగ్గడం, వంటి పరిణామాలు భారత్ విజయానికి బాటలు పరిచాయి-ఈ గెలుపులో సంజూ శాంసన్‌ది  కీలక పాత్ర అని చెప్పకతప్పదు. అయితే, సంజూ దూకుడుకు ఈసారి అదృష్టం తోడయ్యిందనే అనాలి. ఇన్నింగ్స్ మొదట్లో సంజూకు లైఫ్ దక్కకపోయి ఉంటే భారత ఇన్నింగ్స్ మరోలా ఉండేది. సంజూ క్యాచ్‌ను జారవిడిచిన ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ భారీ పొరపాటు చేశాడు. సులువైన క్యాచ్‌ను వదిలిపెట్టి ఇంగ్లండ్‌కు ఓటమిని ఖరారు చేశాడు. మ్యాచ్‌కు అదే టర్నింగ్ పాయింట్.వాస్తవానికి ఇన్నింగ్స్ మొదటి నుంచీ సంజూ దూకుడుగా ఆడాడు. తొలి ఓవర్‌లోనే ఒక ఫోర్, సిక్స్‌ను బాదిన సంజూ రెండో ఓవర్‌లో కాస్త నెమ్మదించాడు. నిలదొక్కుకునేందుకు ప్రయత్నించాడు. ఆ ఓవర్‌లో అభిషేక్ శర్మ రెండు బౌండరీలు రాబట్టాడు. మూడో ఓవర్‌లో సంజూ మళ్లీ దూకుడును కొనసాగిస్తూ జోఫ్రా ఆర్చర్ వేసిన తొలి బంతిని ఫోర్‌గా మలిచాడు. రెండో బంతిని కూడా షాట్ ఆడే ప్రయత్నంలో కెప్టెన్ హ్యారీ బ్రూక్ వైపు మిడాన్ దిశగా బంతిని కొట్టాడు. ఇలా అందివచ్చిన సింపుల్ క్యాచ్‌ను బ్రూక్ అనూహ్యంగా జారవిడిచాడు.సులువైన క్యాచ్‌ను మిస్ చేసినందుకు బ్రూక్ కూడా ఒకింత షాకయ్యాడు. చేసిన తప్పునకు భారీ మూల్యం చెల్లించక తప్పదన్న విషయం స్ఫురించినట్టు ఆశ్చర్యానికి లోనయ్యాడు. అప్పటికే అభిషేక్ శర్మ పెవిలియన్ బాట పట్టడంతో డీలా పడ్డ టీమిండియా అభిమానులు మాత్రం ఊపిరి పీల్చుకున్నారు. ఇక ఆ తరువాత సంజూ వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకపోయింది. ఓ రేంజ్‌లో బౌండరీలు సాధిస్తూ రన్ రేట్‌ను పరుగులు పెట్టించాడు.సంజూ బ్రూక్‌కు దొరికి పెవిలియన్ బాట పట్టి ఉంటే మాత్రం కథ వేరేలా ఉండేది. సంజూ మొదట్లోనే వెనుదిరిగి ఉంటే భారత బ్యాటర్‌లు డిఫెన్స్‌లో పడి ఉండేవారు. పవర్ ప్లే ముగిసే సరికి భారత్ స్కోరు 50కే పరిమితమై ఉండేది. ఇంగ్లండ్ మాత్రం రెట్టించిన ఉత్సాహంతో టీమిండియా బ్యాటర్లపై ఒత్తిడి పెంచేది. మిడిల్ ఓవర్స్‌లో భారత్‌పై పూర్తి ఆధిపత్యం కనబరిచేది. చివరకు భారత్ ఏ 180 పరుగులకో పరిమితమై ఉండేది. కానీ మొదటి పది ఓవర్లలో సంజూ ఇచ్చిన శుభారంభం సద్వినియోగం చేసుకున్న భారత్ భారీ స్కోరు చేయగలిగింది.భారత్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లండ్ తొలి నుంచీ డిఫెన్స్‌లో పడిపోయింది. మొదటి పది ఓవర్లలో నిర్ణయాత్మక భాగస్వామ్యాల్ని నెలకొల్ప లేకపోయింది. జేకబ్ బెతెల్ సెంచరీ సాధించినా ఉపయోగం లేకపోయింది. విల్ జాక్స్, శామ్ కరమ్‌తో కలిసి చెప్పుకోదగ్గ భాగస్వామ్యాలతో ఇన్నింగ్స్‌ను సరిదిద్దేందుకు చేసిన ప్రయత్నాలు విఫలయత్నాలుగా మారాయి. చివరకు ఇంగ్లండ్ ఓటమిని మూటకట్టుకోవాల్సి వచ్చింది.










# అడ్డంగా దొరికిపోయిన విజయ్, త్రిష!

## ఆ రూమర్స్ నిజమేనా

ఇటీవల తెలుగు నాట సినిమా నటుల పెళ్లిళ్లతో తెలుగు పరిశ్రమ కళకళలాడుతుంటే.. మరో వైపు తమిళనాట విడాకుల పరంపర కొనసాగుతూనే ఉంది. ఏడాదికొకరు చొప్పున అక్కడి స్టార్ హీరోలు వివాహ బంధానికి గుడ్ బై చెబుతూ నిత్యం యవార్తల్లో నిలుస్తూ వస్తున్నారు. ఇప్పటికే కొలీవుడ్‌లో జీవీ ప్రకాశ్ కుమార్, ధనుష్, రవి మోహన్ వంటి వారు తమ భార్యలకు విడాకులు ఇవ్వగా ఇప్పుడు ఆ కోవలోకి తలపతి విజయ్  చేరిపోయాడుఇటీవలే విజయ్ భార్య సంగీత కోర్టు మెట్టు ఎక్కడంతో ఈ అంశం తెర మీదకు వచ్చింది. ఆపై భార్యతో విడాకుల వ్యవహారం పూర్తి చేసుకునేందుకు దాదాపు రూ.250 కోట్లు భరణం సైతం ఇచ్చేందుకు సిద్ధమైనట్లు కూడా వార్తలు వచ్చాయి. మరోవైపు విజయ్ సినిమాలకు గుడ్ బై చెప్పి రాజకీయాల్లో తీరిక లేకుండా ఉండగా ఇటీవల ఈ విడాకుల విషయం బయటకు వచ్చి ఆయనకు తీవ్ర సమస్యలు తెచ్చిపెట్టింది. అధికార, ప్రతిపక్షాలు సైతం ఓ రేంజ్‌లో విమర్శలు, ట్రోలింగ్ చేస్తున్నాయి. దీంతో విజయ్‌కు కొత్త తలనొప్పులు తెచ్చాయి. ఆయనను ఫాలో అవుతున్న వారు సైతం ఏం చేయాలో దిక్కులేని పరిస్థితుల్లో చిక్కుకున్నారు. అంతేగాక నటి త్రిష  తో ఎఫైర్ ఉందనే న్యూస్ సైతం బాగా హల్చల్ చేస్తోంది.అయితే.. ఓ వైపు ఈ వార్తలు ఇలా వస్తుండగానే తాజాగా చెన్నైలో ప్రముఖ నిర్మాత కళైపులి సురేశ్ కుమారుడి వివాహ రిసెప్షన్‌కు విజయ్ త్రిషతో కలిసి హజరయ్యారు. ఇప్పుడు ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.

